www.epapersamayam.com
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
SAMAYAM
సంపుటి : 18 | సంచిక : 192 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 21 మార్చి 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5



## మరో 30 రోజుల్లో
# గ్రూప్స్ నియామకాలు

- నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓటమి: సీఎం రేవంత్‌రెడ్డి
- 922 మందికి కారుణ్య, ఉద్యోగ నియామకపత్రాల అందజేత
- 'బిల్డ్‌నౌ పోర్టల్'ను ప్రారంభించిన సీఎం

**సమయం న్యూస్, హైదరాబాద్:** నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే ఎన్నికల్లో భారాస ఓడిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తమకు ఉద్యోగాలు ఇవ్వనివారికి ఉద్యోగాలు ఎందుకనే ఉద్దేశంతో ఆ పార్టీని నిరుద్యోగులుఓడించారన్నారు. భారాస ప్రభుత్వం చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పులు రాష్ట్రానికి గుదిబండగా మారాయని, ప్రతినెలా రూ.10 వేల కోట్ల చొప్పున అసలు, మిత్తి కింద ఇప్పటివరకు రూ.1.53 లక్షల కోట్లు చెల్లించామని తెలిపారు. కాళేశ్వరం నిర్మాణానికి 11 శాతం వడ్డీతో రుణాలు తెచ్చారని, దాన్ని 45 శాతం తగ్గించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక తరువాయి 2లో



## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు



- 'తెలంగాణ... జరూర్ ఆనా' నినాదంతో విస్తృత ప్రచారం
- 140 దేశాల నుంచి యువతుల రాక: జూపల్లి
- గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభం... హైటెక్స్‌లో ముగింపు; మంత్రి జూపల్లి వెల్లడి
- వివరాలు వెల్లడిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**సమయం న్యూస్, హైదరాబాద్:** మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు రాష్ట్రం సిద్ధం అవుతోంది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 'తెలంగాణ... జరూర్ ఆనా' (తెలంగాణకు తప్పక రండి) అనే నినాదంతో మే 7 నుంచి 31 వరకు జరగనుంది. పోటీల్లో పాల్గొనడానికి ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల

తరువాయి 2లో



# మాట నిలబెట్టుకున్నాం

- 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ
- 2026లో జనగణన తర్వాత జిల్లాల వారీగా అమలు చేస్తాం
- బుడగ జంగాలను ఎస్సీల్లో చేరుస్తూ తీర్మానం చేస్తున్నాం
- వర్గీకరణపై నా ఆలోచన సబబేనని సుప్రీంకోర్టు తీర్పు చాటిచెప్పింది
- ఎస్సీలపై వివక్షను ప్రస్తావిస్తూ శాసనసభలో చంద్రబాబు భావోద్వేగం

**సమయం న్యూస్, అమరావతి :** ఎస్సీ వర్గీకరణపై ఎన్నికల సమ యంలో చెప్పి నట్లుగానే మాట నిలబెట్టుకు న్నామని, 30 ఏళ్ల నిరీక్షణకు మంచి ముగింపు పలికామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తరువాయి 2లో



## దొంగల్లా వచ్చి.. సంతకాలు చేసి వెళ్లిపోతున్నారు

- వైకాపా ఎమ్మెల్యేలు సభకు రాకుండా ముఖం చాటేస్తున్నారు
- దొంగచాటుగా సంతకాలు పెట్టాల్సిన ఖర్మేంటి?
- ఎన్నుకున్న ప్రజలకు తలవంపులు తెచ్చేలా ప్రవర్తించొద్దు
- సభాపతి అయ్యన్నపాత్రుడు ధ్వజం 2లో

## రూ.2 వేల కోట్లతో
# తైవాన్ పారిశ్రామిక పార్క్

* ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకు ఒప్పందం

**సమయం న్యూస్, హైదరాబాద్:** తైవాన్‌కు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తల సమూహం (ఎలీజియన్స్ గ్రూప్) హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడితో మొట్టమొదటి ప్రపంచస్థాయి సాంకేతిక, పారిశ్రామిక పార్క్(ఐటీఐపీ)ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు... నిర్దిష్ట కార్యాచరణతో రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రస్తుతం తైవాన్ రాజధాని తైపీలో పర్యటిస్తోంది. తైవాన్‌భారత ఆర్థిక సంబంధాల పురోగతి కార్యక్రమంలో భాగంగా.. గురువారం 11 తరువాయి 2లో





## భారత సైన్యం
## అమ్ములపొదిలోకి మరిన్ని అస్త్రాలు

* రూ.54 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు డీఏసీ ఆమోదం
* 7 వేల కోట్ల విలువైన శతఘ్నుల కొనుగోళ్లకు కేంద్రం పచ్చజెండా

**సమయం న్యూస్:** సాయుధ దళాల ఆధునికీకరణే లక్ష్యంగా ఈ ఏడాదిని.. 'సంస్కరణల సంవత్సరం'గా ప్రకటించిన రక్షణశాఖ త్రివిధ దళాల బలోపేతానికి కీలక నిర్ణయాలు తీసుకుంది. రక్షణశాఖమంత్రి

తరువాయి 2లో

## నయనానందకరం.. కదిరి ఖాద్రీశుడి రథోత్సవం

**సమయం న్యూస్, కదిరి :** శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవం గురువారం నయన శోభితంగా సాగింది. శ్రీదేవి, భూదేవి సమేత వసంతవల్లభులు కొలువుదీరిన రథం ముందు ఆవాహన చేస్తూ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, యశోదాదేవి దంపతులు పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు నిర్ణయించిన సుముహూర్తానికి బ్రహ్మరథోత్సవాన్ని ప్రారంభించారు. రథంపై స్వామివారు తిరు వీధుల్లో పర్యటించారు. సాయంత్రం 3.53 గంటలకు రథం యథాస్థానానికి చేరింది. ఈ ఉత్సవానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు కర్ణాటక, తమిళనాడు నుంచీ అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.





## ట్రంప్ ఫోన్‌కాల్‌తో ఎలాంటి ఒత్తిడి ఎదుర్కోలేదు

* రష్యా నుంచి విరమణ పత్రం కావాలి
* అంతవరకు పోరు కొనసాగుతుంది: జెలెన్‌స్కీ

**సమయం న్యూస్, కీవ్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్లో మాట్లాడినప్పుడు తాను ఎలాంటి ఒత్తిడి ఎదుర్కోలేదని, ముఖ్యమైన అంశాలపై సానుకూల చర్చలు జరిగాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు.

తరువాయి 2లో

## సినీ ప్రముఖులపై
# బెట్టింగ్ యాప్‌ల కేసు



- నిందితుల్లో నటులు రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, వైకాపా నేత శ్యామల సహా 25 మంది
- మియాపూర్ పోలీసుస్టేషన్‌లో ఎఫ్ఐఆర్
- మరో కేసులో విచారణకు హాజరైన ఇద్దరు యాంకర్లు

**సమయం న్యూస్, హైదరాబాద్:** నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారం యాంకర్లు, బుల్లితెర నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల నుంచి సినీ ప్రముఖుల దాకా వెళ్లింది. గురువారం మియాపూర్ పోలీసుస్టేషన్‌లో తరువాయి 2లో

సమయం
మన గొంతుకే.. మన పత్రిక · తెలుగు దినపత్రిక
APTEL/2006/18267
www.epapersamayam.com



# మరో 30 రోజుల్లో గ్రూప్స్ నియామకాలు

(మొదటిపేజీ తరువాయి)

చెల్లించిన రూ.1.53 లక్షల కోట్లు తమ చేతిలో ఉంటే 75 లక్షల మందికి రుణమాఫీ చేసేవాళ్లమని, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేసేవాళ్లమని ఆయన పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.8,000 కోట్లను భారాస పెండింగ్ పెట్టడంతో వాటిని చెల్లించడం సమస్యగా మారిందన్నారు. అతికష్టమ్మీద ప్రతినెలా రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో త్వరలో మరో 3040 రోజుల్లో గ్రూపు 1, 2, 3లలో 2 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో యాదగిరిగుట్ట దేవస్థానం ఉండగా తితిదేను ప్రతిసారి అడుక్కోవడం ఎందుకని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య, కొత్త నియామకాలకు సంబంధించి 922 మందికి పత్రాలు అందజేశారు. బిల్డ్‌నౌ పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

**పదేళ్ల కల సాకారం**

"నియామక పత్రాలు అందుకుంటున్న వారికి, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు. మీ కల నిజం కాబోతోంది. ముఖ్యమంత్రి పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీ సభ్యుడిగా విజయం సాధించినప్పుడే నాకు ఎక్కువ సంతోషం కలిగింది. తొలి ఉద్యోగం ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఉద్యోగం చేసినంత కాలం గరంగా ఉండాలి తప్ప బేషరం కావద్దు. గత సర్కారు నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదు. తెలంగాణ సాధనలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. ఎంతోమంది ప్రాణత్యాగం చేశారు. స్వరాష్ట్రం ఏర్పడినా తెలంగాణ కోసం అమరులైనవారి ఆశయాలు, నిరుద్యోగుల కలలు నెరవేరలేదు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస పోటీ పరీక్షలను నిర్వహించలేదు. మేం ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గతంలో నోటిఫికేషన్లు వేయాలని ధర్నాలు చేసేవారు. ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. పరీక్షలు వద్దు, వాయిదా వేయండి అంటూ నిరుద్యోగులు ధర్నా చేసే పరిస్థితి వచ్చింది. వాళ్లు చేయలేని పని మేం చేస్తోంటే భారాస నేతలు తట్టుకోలేకపోతున్నారు. తామే నోటిఫికేషన్లు వేశామని, మేం చేసిందేమీ లేదనిమాట్లాడుతున్నారు.

**నాపై ఎందుకుంటుంది కోపం?**

నాపై వ్యతిరేకత, కోపం ఉందని కొందరంటున్నారు. ఎందుకు కోపం? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకా? రైతు రుణమాఫీ చేసినందుకా? మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినందుకా? వారిని కోటీశ్వరులను చేస్తున్నందుకా? అదానీ, అంబానీలతో పోటీపడేలా ఆడబిడ్డలకు సోలార్ విద్యుదుత్పత్తి చేసే అవకాశం కల్పించినందుకా? పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా?

**అదే టెంపర్‌మెంట్!**

ఇరవై ఏళ్ల క్రితం జడ్పీటీసీ సభ్యుడిని అయినప్పటి నుంచి ఉన్న టెంపర్‌మెంట్‌తోనే ఇప్పటికీ వ్యవహరిస్తున్నాను. హుందాగా వ్యవహరించాలంటున్నారు. జానారెడ్డి ఎంత హుందాగా ఉండేవారు. అలా ఉండడం వల్ల కేసీఆర్ అవమానించారు. హోదాను బట్టి నా విజన్ మారుతోంది. కానీ, టెంపర్‌మెంట్ మారలేదు. అస్సలు మార్చుకోను. రేవంత్‌రెడ్డికి పట్టు రాలేదని కొందరు మాట్లాడుతున్నారు. రాజయ్య, ఈటల లాంటి వారిని సస్పెండ్ చేస్తేనే పట్టు వచ్చినట్టా? మా ప్రభుత్వంలో నేను, సీతక్క, శ్రీధర్‌బాబు.. ఇలా 11 మందిమి మాత్రమే మారాం. పోలీసులు, ఇతర వ్యవస్థ పాతదే. గతంలో కోదండరాం ఇంటి తలుపులు పగులగొట్టినోళ్లు.. మేం ఆదేశాలు ఇస్తే కేసీఆర్ ఇంటి తలుపులు పగులగొట్టడం ఎంతసేపు? వాళ్లలాగా మేం అణచివేయాలనుకుంటే ఎంతసేపు?

*** అందాల పోటీలతో రూ.వందల కోట్ల ఆదాయం..**

మిస్ వరల్డ్ పోటీలపై కొందరు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. పర్యాటక రంగానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం. మిస్ వరల్డ్ పోటీలతో ప్రపంచం తెలంగాణ వైపు చూడబోతోంది. వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులు తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించబోతున్నారు. 3,000 అంతర్జాతీయ ఛానెళ్లు, పత్రికలు వస్తాయి. మేం దుబారా ఖర్చులు చేయం. ఐదో, పదో కోట్లు ఖర్చు చేస్తే హోటల్, ఫుడ్ ఇండస్ట్రీకి రూ.వందల కోట్ల ఆదాయం వస్తుంది. ఫార్ములా ఈ రేస్ ముసుగులో ప్రభుత్వ సొమ్ము దోచుకున్నవారికి, మాకు పోలికా?

**ఈ ప్రశ్నకు మోదీ సమాధానం చెప్పాలి**

ప్రధాని మోదీ అంటే నాకు గొప్ప గౌరవం. కానీ, ఈ ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పాలి. అభివృద్ధి అంతా దక్షిణాదిలోని తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకల్లోనే ఉంది. గుజరాత్, యూపీ, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశాల నుంచి నిరుద్యోగులు మన వద్దకు ఉద్యోగాల కోసం వస్తున్నారు. ఇక్కడి నుంచి మీ వద్దకు ఎందుకు రావడం లేదు? మేం అభివృద్ధి సాధించినట్లా.. మీరు చేసినట్లా?

*** అక్రమాలను నిరోధించేందుకు 'బిల్డ్‌నౌ పోర్టల్'**

హైదరాబాద్ నగరంలో భవన నిర్మాణ అనుమతుల్లో అక్రమాలను అరికట్టేందుకే బిల్డ్‌నౌ పోర్టల్‌ను తీసుకొచ్చాం. గతంలో మాన్యువల్‌గా అనుమతులు ఇచ్చేవారు. వాటి రికార్డులు దొరకడం లేదు. ఇకపై ఎంతటివారైనా ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాల్సిందే. దీనిపై కొందరు బిల్డర్లు నామీద అలిగారు. ఎవరు ఒత్తిడి తెచ్చినా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే పరిశీలించి, దాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టి పారదర్శకతతో అనుమతి ఇస్తాం. కొత్త విధానం వల్ల భవనాలు కట్టే భూమి ఎవరిదో, చెరువులో ఉందో, నాలాలో ఉందో తెలుతుంది'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి అందగత్తెలు తరలి రానున్నారు. పోటీల ప్రారంభ కార్యక్రమం మే 10న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో, ముగింపు వేడుకలు అదే నెల 31న హైటెక్స్‌లో జరుగుతాయి. ఈ మధ్యలో రాష్ట్రంలోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలకు యువతులను తీసుకెళతారు. మొత్తం 21 ప్రదేశాల్లో 23 థీమ్‌లతో ఈవెంట్లు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ మేరకు మిస్ వరల్డ్ పోటీల నిర్వాహకులు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు, మిస్ వరల్డ్(2024) క్రిస్టినా పిజ్కోవా తదితరులు గురువారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో 72వ ఎడిషన్ మిస్ వరల్డ్ పోటీల పోస్టర్‌ను, తెలంగాణ పర్యాటక శాఖ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి క్రిస్టినా పోచంపల్లి ఇక్కత్ చీర కట్టుతో వచ్చి ఆకట్టుకున్నారు.

*** తెలంగాణకు సదవకాశం, గర్వకారణం**

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... "మిస్‌వరల్డ్ పోటీలను అట్టహాసంగా నిర్వహిస్తాం. తెలంగాణ సాంస్కృతిక, పర్యాటక ప్రదేశాలను ప్రపంచానికి పరిచయం చేసే సదవకాశం వచ్చింది. ఇది రాష్ట్రానికి గర్వకారణం. ఈ పోటీలను హైదరాబాద్‌లో జరిగేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో మేం గట్టిగా ప్రయత్నించి సఫలమయ్యాం. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే మా ప్రయత్న ప్రధాన ఉద్దేశం. వీటికయ్యే ఖర్చు రూ.54 కోట్లు. అందులో నిర్వాహకులు, ఆతిథ్య రాష్ట్రం 5050 భాగస్వామ్య నమూనాను అనుసరిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రూ.27 కోట్లు భరించాల్సి ఉంది. ఇందులో పర్యాటకశాఖ ఇచ్చేది రూ.5 కోట్లు. మిగతా రూ.22 కోట్లను టూరిజం కార్పొరేషన్ స్పాన్సర్ల ద్వారా సేకరిస్తుంది' అని వివరించారు.

*** భారత్‌కు నా హృదయంలో ఎంతో ప్రాధాన్యం**

భారతదేశానికి రాగానే తనకు చాలా గొప్పగా స్వాగతం పలికారని ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా తెలిపారు. ఆమె మాట్లాడుతూ... "నా ప్రయాణానికి ఇండియానే వేదిక. ముంబయిలో జరిగిన 71వ మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా నిలిచా. తెలంగాణకు వచ్చాక యాదగిరిగుట్టకు వెళ్లా. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించడం మంచి అనుభూతిని ఇచ్చింది. నా హృదయంలో భారతదేశానికి చాలా ప్రాధాన్యముంది" అని అన్నారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈవో జూలియా మోర్లీ, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాశ్‌రెడ్డి, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్నాం

(మొదటిపేజీ తరువాయి)

వర్గీకరణపై అపోహలు అక్కర్లేదని, ఎవరికీ నష్టం జరగదని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణపై శాసనసభలో గురువారం చేపట్టిన లఘుచర్చకు సీఎం సమాధానమిచ్చారు. 'ఎస్సీ ఉపకులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ చేశాం. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రాష్ట్రం యూనిట్‌గా అమలు చేయాలని నిర్ణయించాం. 2026 జనగణన తర్వాత వర్గీకరణను జిల్లాల వారీగా అమలుచేస్తాం. అందరికీ సామాజిక న్యాయం అందించేందుకు కట్టుబడి ఉన్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. 'సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా రాజీవ్‌రంజన్ మిశ్ర ఏకసభ్య కమిషన్‌ను నియమించాం. మొత్తం 59 కులాలను కమిషన్ మూడు గ్రూపులుగా విభజించి, రిజర్వేషన్లు సిఫారసు చేసింది. మొదటి గ్రూపులో రెల్లి, అనుబంధ ఉపకులాలకు 1%, రెండో గ్రూపులో మాదిగ, అనుబంధ కులాలకు 6.5%, మూడో గ్రూపులో మాల, అనుబంధ కులాలకు 7.5% చొప్పున రిజర్వేషన్లను ప్రతిపాదించింది. రెండు, మూడో గ్రూపుల్లో 0.5% ఉన్నందున దీన్ని సర్దుబాటు చేసేందుకు 200 రోస్టర్లను సిఫారసు చేసింది. మొదటి 100లో మూడు గ్రూపులకు వరసగా 1%, 6%, 8%గా, రెండో వందలో 1%, 7%, 7% చొప్పున ఇచ్చారు' అని సీఎం వెల్లడించారు.

*** సుదీర్ఘ పోరాటం.. నా అనుబంధం**

'మంద కృష్ణమాదిగ దండోరా పేరుతో నారావారిపల్లెలోని మా ఇంటి నుంచే పాదయాత్ర ప్రారంభించారు. మా అమ్మకు వినతిపత్రమిచ్చి, ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. ఇవన్నీ గుర్తు చేసుకున్నప్పుడు భావోద్వేగానికి గురవుతాం. వారి డిమాండ్లు సమంజసంగా ఉండడంతో అప్పట్లో జస్టిస్ రామచంద్రరావు కమిషన్ వేశాం. ఆ కమిషన్ ఎస్సీలను నాలుగు కేటగిరీలు.. ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలని నివేదించింది. దానిపై మేం తెచ్చిన చట్టాన్ని హైకోర్టు సమర్థించగా, సుప్రీంకోర్టు కొట్టేసింది. 2007లో ఏర్పాటైన ఉషా మెహ్రా కమిషన్.. 2000 04 మధ్యలో వర్గీకరణతో అన్నివర్గాలకు కొంత మేలు జరిగిందని పేర్కొంది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు నిండినా, అసమానతలపై పోరాడాల్సి వస్తోంది. కొన్ని కులాల జనాభా కొన్ని జిల్లాల్లో ఎక్కువగా ఉంది. ఉమ్మడి పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల్లో మాలలు అధికంగా ఉండగా, మాదిగలు రాయలసీమలో ఎక్కువగా ఉన్నారు. జిల్లాల వారీగా రిజర్వేషన్లు అమలు చేయాలంటే జనాభా లెక్కలు సరిగా లేవు. అందుకే ఆ మేరకు సిఫారసు చేయలేకపోతున్నట్లు మిశ్ర కమిషన్ తెలిపింది. 2026లో జనగణన చేపట్టాక, ఆ డేటా ఆధారంగా జిల్లాల వారీగా వర్గీకరణ చేసుకోవచ్చని సూచించింద'ని చంద్రబాబు తెలిపారు.

*** కులవివక్షపై యుద్ధం..**

'కులవివక్షపై తెదేపా ప్రభుత్వం యుద్ధం చేసింది. ఒకప్పుడు గ్రామాల్లో బోర్లు, బావుల వద్ద ఎస్సీలు నీళ్లు తీసుకెళ్లకుండా, వీధుల్లో చెప్పులేసుకొని తిరగకుండా, దేవాలయాల్లోకి ప్రవేశించకుండా వివక్ష ఉండేది. టీ స్టాళ్లలో రెండు గ్లాసుల విధానం ఉండేది. ఇవన్నీ చూశాక జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాను. 42 సిఫారసులు చేస్తే, దానిపై 25 జీవోలు, మెమోలు ఇచ్చాం. గిరిజన ప్రాంతాల్లో వారి భూములకు భద్రత కల్పించేలా చట్టం తెచ్చాం. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి సెల్ ఏర్పాటు చేశాం. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అధికారుల బృందాలను గ్రామాలకు పంపించాం. దళితుల సమస్యలపై పోరాడే సంస్థలు, వ్యక్తులకు ప్రోత్సాహకాలు అందించాం. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులకు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటుచేశాం. ఎస్సీల తరఫున వాదించేందుకు నిపుణులైన న్యాయవాదులను నియమించాం. మొదటిసారి దళితుడు బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌ను చేసిన పార్టీ తెదేపా. దళితురాలు ప్రతిభాభారతిని శాసనసభ స్పీకర్‌ను చేశాం. ఐఏఎస్ కాకి మాధవరావును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించాం. దేశంలో తొలిసారి ఎస్సీ, ఎస్టీలకు 50% ఇళ్ల రిజర్వేషన్ అమలు చేసింది ఎన్టీఆరే. ఎస్సీ, ఎస్టీ పిల్లలు చదువుకోవడానికి గురుకులాలు పెట్టారు. ఈ ఏడాది ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా ఎస్సీలకు రూ.340 కోట్ల రాయితీతో ఆర్థిక సహాయ పథకాలను అందిస్తున్నాం. 201419లో ఉప ప్రణాళికను సమర్థంగా అమలుచేశాం. మాల, మాదిగలకు జనాభా ప్రాతిపదికన నిధులిచ్చామ'ని వివరించారు.

*** బేడ, బుడగ జంగాలు గ్రూప్-1లో**

'బేడ, బుడగ జంగాల వారు ఏ కులంలోనూ లేరు. దీనికి అప్పట్లో జేసీ శర్మ ఏకసభ్య కమిటీ నివేదిక ఇచ్చింది. బుడగ జంగాలను ఎస్సీ 1 గ్రూపులో చేర్చేందుకు శాసనసభలో తీర్మానించి, కేంద్రానికి పంపిస్తున్నాం. పూర్వపు మద్రాస్ రాష్ట్రంలో బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చలేదు. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో మాత్రం వీరు ఎస్సీల్లో ఉన్నారు. 1956లో వీరిని ఉమ్మడి ఏపీలో 10 జిల్లాలకు పరిమితం చేశారు. 1976లో బేడ, బుడగ జంగాలను ఉమ్మడి ఏపీ మొత్తం ఎస్సీల్లో చేర్చారు. 2002లో ఎస్సీ జాబితా నుంచి తొలగించారు. తెలంగాణకు చెందినవారు మాత్రమే ఎస్సీలకు అర్హులని ఇచ్చారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో వీరిని ఏపీలో ఎస్సీల నుంచి తొలగించారు' అని సీఎం వివరించారు.

*** మారుమూల పల్లె నుంచి ప్రస్థానం**

'మారుమూల పల్లెలో పుట్టి పెరిగినవాణ్ని. రోడ్డు ఉంటేనే, బస్సు వస్తుందంటే ఇంటికో ఎడ్ల బండి కట్టి, మట్టి తోలి రోడ్డు వేసిన జ్ఞాపకాలున్నాయి. విద్యార్థి దశ నుంచే పోరాడి, అంచలంచెలుగా ఎదిగాను. అంటరానితనం నిర్మూలన, సామాజిక న్యాయం కోసం పని చేసినందుకు గర్వంగా ఉంది.

# సినీ ప్రముఖులపై బెట్టింగ్ యాప్‌ల కేసు

(మొదటిపేజీ తరువాయి)

నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, వైకాపా అధికార ప్రతినిధి శ్యామలపై కేసు నమోదైంది. వీరితో పాటు బుల్లితెర నటులు, ఇన్‌ఫ్లుయెన్సర్లు శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృతాచౌదరి, నయనిపావని, నేహాపఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణుప్రియ, హర్షసాయి, భయ్యా సన్నీయాదవ్, టేస్టీ తేజ, రీతూచౌదరి, బండారు సుప్రీత తదితరుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. బీఎన్ఎస్‌లోని 318(4), 112, రెడ్‌విత్ 49, తెలంగాణ గేమింగ్ యాక్ట్‌లోని 3, 3(ఎ), 4 సెక్షన్లు, ఐటీ చట్టం 2000, 2008లోని 66డి సెక్షన్ల కింద ఈ కేసు నమోదైంది. మియాపూర్‌కు చెందిన వ్యాపారి పీఎం ఫణీంద్రశర్మ బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారు. ఈ నెల 17న పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లోనూ శ్యామల, విష్ణుప్రియ, సుప్రీత, టేస్టీ తేజ, భయ్యా సన్నీయాదవ్, ఇమ్రాన్‌ఖాన్ సహా 11 మందిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే.

**భారీగా కమీషన్లు, పారితోషికాలు'**

"చట్టవిరుద్ధ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇందుకు వారు భారీగా కమీషన్, పారితోషికం తీసుకుంటున్నారు. ఈ యాప్‌ల కారణంగా అప్పులపాలై అనేక మంది ఆత్మహత్యలు చేసుకోగా, చాలా కుటుంబాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఒక దశలో నేను కూడా వీటి ప్రభావానికి గురయ్యా. నా కుటుంబం హెచ్చరికతో ఆగిపోయా. బెట్టింగ్‌లను ప్రోత్సహిస్తున్న వారందరిపై చర్యలు తీసుకోవాలి'' అని ఫణీంద్రశర్మ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# రూ.2 వేల కోట్లతో తైవాన్ పారిశ్రామిక పార్క్

(మొదటిపేజీ తరువాయి)

సంస్థలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. 'ఐటీఐపీ'కి రాష్ట్ర ప్రభుత్వం కొంగరకలాన్‌లోని ఎలక్ట్రానిక్స్ పార్కులో ఇప్పటికే 15 ఎకరాలను కేటాయించింది. పూర్తి స్థాయిలో పరిశ్రమల ఏర్పాటుకు మరో 250 ఎకరాలను కేటాయించాలని తైవాన్ కంపెనీలు అభ్యర్థించాయి. భూ కేటాయింపులు పూర్తయిన వెంటనే పారిశ్రామికవాడ పనులు ప్రారంభిస్తామని తైవాన్ ప్రతినిధులు స్పష్టంచేశారు. రానున్న మూడేళ్లలో మొదటి దశలో రూ.2,000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమల నిర్మాణం పూర్తయి, ఉత్పాదన ప్రారంభమవుతుంది. ఈ పార్కులో ఎలక్ట్రానిక్స్, సోలార్ పరికరాలను ఉత్పత్తి చేస్తారు. ఆయా పరిశ్రమలకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిపుణులను అందుబాటులో ఉంచుతామంటూ మంత్రి శ్రీధర్‌బాబు పంపించిన సందేశాన్ని రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ విభాగం డైరెక్టర్ వింగ్ కమాండర్ డా.సూర్యకాంత్ శర్మ తైవాన్ ప్రతినిధులకు వివరించారు. "తెలంగాణలో ప్రతిభావంతులైన మానవ వనరుల లభ్యతతోపాటు అత్యంత అనుకూల పారిశ్రామిక వాతావారణం(ఇకో సిస్టం) ఉంది. అక్కడ పనిచేయనున్న తైవాన్ నిపుణుల కోసం 'ఫర్మోసా టౌన్'ను నిర్మిస్తాం. త్వరలో తెలంగాణలో పర్యటించి సీఎం రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబులకు మా ప్రణాళికలను వివరిస్తాం'' అని తైవాన్ ప్రతినిధుల గ్రూప్ ఛైర్మన్ సైమోన్ లీ వివరించారు. ఒప్పంద కార్యక్రమంలో తైవాన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి హో చున్సిన్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇండియా తైపీ అసోసియేషన్ మన్వర్‌సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగల్లా వచ్చి.. సంతకాలు చేసి వెళ్లిపోతున్నారు

అమరావతి: వైకాపా ఎమ్మెల్యేలు ఎవరికీ కనిపించకుండా దొంగల్లా వచ్చి హాజరుపట్టీలో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు ధ్వజమెత్తారు. గౌరవప్రదమైన స్థానంలో ఉండాల్సిన సభ్యులకు ఇలా దొంగచాటుగా సంతకాలు పెట్టాల్సిన ఖర్మ ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. సంతకాలు చేసి సభకు రాకుండా ముఖం చాటేయటం వారి గౌరవాన్ని తగ్గిస్తుందే తప్ప.. ఏ మాత్రమూ పెంచదని పేర్కొన్నారు. ఓట్లేసి ఎన్నుకున్న ప్రజలకు ఆదర్శంగా నిలవాలే కానీ తలవంపులు తెచ్చేలా ప్రవర్తించొద్దని సూచించారు. సభకు హాజరై తమ సమస్యలపై మాట్లాడాలనే ప్రజలు వారిని ఎన్నుకున్నారు తప్ప.. ఎవరికీ కనిపించకుండా హాజరుపట్టీలో సంతకాలు చేసి వెళ్లిపోవటానికి కాదని అన్నారు. ఇప్పటికైనా వారంతా గౌరవంగా సభకు రావాలని పిలుపునిచ్చారు.

*** నాకు కనిపించలేదు.. మీకు కనిపించారా?**

'వైకాపా ఎమ్మెల్యేలు వై.బాలనాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్ష, మత్స్యరాశ విశ్వేశ్వరరాజు, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, దాసరి సుధ హాజరుపట్టీల్లో సంతకాలు పెట్టినట్లు నా దృష్టికి వచ్చింది. గత నెల 24న గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత నుంచి వీరంతా వేర్వేరు తేదీల్లో సంతకాలు పెట్టారు. వారెవరూ సభలో నాకు కనిపించలేదు. మీకెవరికైనా కనిపించారా?' అని సభాపతి సభ్యుల్ని ప్రశ్నించారు. కర్నూలులో గ్రీన్ కో ప్రాజెక్టుకు సంబంధించి వైకాపా ఎమ్మెల్యేలు వై.బాలనాగిరెడ్డి, బి.విరూపాక్షిలు లిఖితపూర్వకంగా పంపించిన ప్రశ్న.. ప్రశ్నోత్తరాల సమయంలో చర్చకొచ్చింది. అయితే ఆ పార్టీ సభ్యులెవరూ సభకు హాజరుకాకపోవటాన్ని ప్రస్తావిస్తూ సభాపతి మాట్లాడారు. 'వైకాపా సభ్యులు లిఖితపూర్వకంగా ప్రశ్నలను సభకు పంపిస్తున్నారే తప్ప.. ఆ ప్రశ్నలు అడగటానికి సభలో ఉండట్లేదు. అసలు వారు సభకే రావట్లేదు.

# ట్రంప్ ఫోన్‌కాల్‌తో ఎలాంటి ఒత్తిడి ఎదుర్కోలేదు

(మొదటిపేజీ తరువాయి)

బుధవారంనాటి పరిణామాలపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంభాషణ ఫలప్రదంగా సాగిందన్నారు. రష్యాఉక్రెయిన్ శాంతి ఒప్పందానికి సంబంధించిన అవసరాల జాబితాను కీవ్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. పోరు తాత్కాలిక విరమణలో ఇంధన మౌలిక సదుపాయాలు మాత్రమే కాకుండా రైలు, ఓడరేవు సౌకర్యాలు ఉండవచ్చన్నారు. కొన్ని రంగాలపై నెలరోజులపాటు పోరు విరమణ గురించి రష్యా నుంచి సంబంధిత పత్రం వచ్చేవరకు దాడులు కొనసాగుతూనే ఉంటాయన్నారు. "రష్యా ఆక్రమించిన జపోరిజియా అణువిద్యుత్తు ప్లాంటు గురించి చర్చించాం. దానిని మాకు తిరిగి ఇస్తే, దాని ఆధునీకీకరణ, పెట్టుబడుల్లో అమెరికా ప్రమేయంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపాను. ట్రంప్ ఉక్రెయిన్‌లో పర్యటిస్తే యుద్ధాన్ని ఆపేందుకు ఎంతో తోడ్పడుతుంది'' అని చెప్పారు. ఏయే రకాల మౌలిక సదుపాయాలకు దాడుల నుంచి రక్షణ లభిస్తుందనేది ఈ వారాంతంలో సౌదీ అరేబియాలో జరిగే చర్చల్లో తెలుస్తుందన్నారు. తమకు సాయం అందించడాన్ని పాశ్చాత్య దేశాలు నిలిపివేయాలన్న రష్యా షరతును ఆయన తోసిపుచ్చారు.

# భారత సైన్యం అమ్ములపొదిలోకి మరిన్ని అస్త్రాలు

(మొదటిపేజీ తరువాయి)

రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) రూ.54,000 కోట్ల విలువైన సైనిక ఆధునీకీకరణ ప్రాజెక్టులకు గురువారం ప్రాథమిక ఆమోదం తెలిపింది. ఇందులో టి90 ట్యాంకుల ఆధునీకీకరణతో పాటు.. గగనతల ముందస్తు హెచ్చరికల వ్యవస్థల కొనుగోళ్లకు సంబంధించిన ప్రతిపాదనలూ ఉన్నాయి. మరోవైపు ప్రధాని మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) కూడా కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్ (అటాగ్స్) అనే శతఘ్నులను సైన్యంలో తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు రూ.7,000 కోట్ల విలువైన భారీ ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందం ప్రకారం.. మొత్తం 307 శతఘ్నులను సైన్యం కోసం కేంద్రం కొనుగోలు చేయనుంది. దీంతో పాటు.. 327 గన్ టోయింగ్ వాహనాలకూ ఆర్డర్ ఇవ్వనుంది.



## తోటపల్లి ఆధునికీకరణ పూర్తి చేయాలి

**పాలకొండ, మార్చి 20, సమయం న్యూస్ : తోటపల్లి కాలువల ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కోరారు. అసెంబ్లీలో గురువారం ఆయన మాట్లాడారు. నాగావళ నదిపై ఎడమ ప్రధాన కాలువ, కుడి ప్రధాన కాలువల ద్వారా 64వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడానికి 1908లో తోటపల్లి రెగ్యులేటర్ నిర్మించారని చెప్పారు. 2018లో టీడీపీ ప్రభుత్వంలో తోటపల్లి కుడి, ఎడమ ప్రధాన కాలువల ఆధునికీకరణకు రూ.195.34 కోట్లు అంచనా విలువతో ఆధునికీకరణ పనిని మంజూరు చేశారని తెలిపారు. సదరు పని 23 శాతం జరిగిందని, మొత్తం రూ.41కోట్లు పని జరగగా, రూ.23కోట్లకు సంబంధించి బిల్లు విడుదల అయ్యిందని, రూ.18కోట్లు విడుదల కావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు.**



## రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలి

* **కలెక్ట ర్రాహుల్ రాజ్**
* **పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**
* **వంద శాతం లక్ష్యాన్ని సాధించడానికి కష్టపడే తత్వం అలవాటు చేసుకోవాలి**
* **ప్రణాళిక ప్రకారం ఋణాలు మంజూరు చేయుచున్నందుకు బ్యాంకర్స్ ని అభినందించిన కలెక్టర్**
* **కలెక్టరేట్ కార్యాలయంలో బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచన**

**మెదక్ మార్చి20 (సమయం న్యూస్):** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం సంబంధిత ఎల్డిఎం నరసింహామూర్తి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలసి ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వార్షిక ప్రణాళిక ప్రకారం వివిధ రంగాలలో Rs. 5857 కోట్లు రుణాల లక్ష్యం ఉండగా, Rs. 3732.59 కోట్లు (63.72%) రుణాలు ఇవ్వడం జరిగింది. ఇందులో వ్యవసాయతర రుణాల లక్ష్యం Rs.3671 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో Rs. 2613.04 కోట్లు (71%) మంజూరు చేయటం జరిగింది. పంట రుణాల లక్ష్యం Rs.2274 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో Rs. 1691.11 కోట్లు (74.36%) మంజూరు చేయటం జరిగింది. కలెక్టరు గారు ప్రణాళిక ప్రకారం ఋణాలు మంజూరు చేయుచున్నందుకు బ్యాంకర్స్ ని అభినందించారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు.స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. జిల్లా కలెక్టర్, వచ్చే వార్షిక ప్రణాళిక (202526) కొరకు NABARD వారు సిద్ధం చేసిన potential linked credit plan ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి DRDO ఎల్డీఎం నరసింహ మూర్తి, డీడీఎం నాబార్డ్ కృష్ణ తేజ, ఎల్డిఓ ఆర్బీఐ రెహమాన్ , వివిధ వాణిజ్య, సహకార మరియు RRB బ్యాంకుల కంట్రోలర్స్, ఇతర సీనియర్ డిస్ట్రిక్ట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాల పై అపద మిత్ర

* **వాలంటీర్లు పూర్తి స్థాయిలోవవగాహన పెంపొందించుకోవాలి**
* **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, మార్చి20, (సమయం న్యూస్) :** జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా రక్షణ చర్యలో భాగంగా విపత్తు, సంసిద్ధత అనే అంశాలపై ఆపదమిత్ర వాలంటీర్లు అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.

**జిల్లాలో 200 వాలంటీర్లకు శిక్షణ**

గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో గల టీఎన్జీవోస్ భవనం నందు యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణాధికారి వై దామోదర్ రెడ్డి,, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, మెప్మా పిడి ఇందిరా జడ్పీ సీఈఓ ఎల్లయ్య , తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ఆప్దా మిత్ర వాలంటీర్లు కు శిక్షణ కార్యక్రమం కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.




ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం విపత్తు ప్రమాద తగ్గింపు విపత్తు నిర్వహణ వ్యవస్థ'పై దృష్టి పెట్టడం, విద్యా సామర్థ్యాన్ని బలోపేతం చేయడం ,సాంకేతిక పురోగతిని ఉపయోగించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. .ఈ శిక్షణలో భాగంగా ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు అనగా వరదలు, భూకంపాలు, సునామీలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదురుకోవాలి మరియు వాటి నుండి ప్రజల ప్రాణాలను మరియు వారి యొక్క ఆస్తులను ఎలా కాపాడాలి అనే వాటి పైన శిక్షణను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మన జిల్లాలో ఎక్కువ ఉరుములు విపత్తు గతంలో సంభవించిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక వాలంటీర్లు ప్రజలను రక్షించేందుకు మానవతా జోక్యంలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. శిక్షణ సమయంలో, కమ్యూనిటీ వాలంటీర్లకు విపత్తు నిర్వహణ, ప్రాథమిక శోధన & రక్షణ, అగ్ని భద్రతా చర్యలు, పాము కాటు, ఉరుములు & మెరుపులు మరియు వరద రక్షణ యొక్క ప్రాథమిక అంశాలను నేర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వాలం టీర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కంటోన్మెంట్ లో 9.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన






**హైదరాబాద్ మార్చి20 (సమయం న్యూస్):** కంటోన్మెంట్ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు జూన్ మాసంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం కంటోన్మెంట్ లో ఆశా ఆఫీసర్స్ కాలనీ నుండి రైల్వే స్టేషన్ వరకు రూ 1.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంటోన్మెంట్ లో 9.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటున్నామని వీటిని జూన్ మాసం లోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కంటోన్మెంట్ నియోజవర్గంలోపెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ హాల్స్ ,తాగునీటి సమస్య ,జి హెచ్ ఎం సి లోకి తీసుకొని పరిష్కరిస్తామని తెలిపారు. ఇతర సమస్యలు శాసన సభ వేదికగా ముఖ్యమంత్రి దగ్గర ఇతర మంత్రుల దగ్గర ఎమ్మెల్యే గణేష్ గారు చర్చిస్తారన్నారు. నియోజవర్గ సమస్యలు పట్టించుకున్నప్పుడే మన పనికి సార్థకత ఉంటుందన్నారు. ఆ పనిలో ఎమ్మెల్యే గణేష్ ముందుంటారు. కంటోన్మెంట్ నియోజకవర్గ సమస్యలు ఎప్పటికీ కప్పుడు పరిష్కారం తీసుకుంటున్నారని అన్నారు. హైదరాబాద్ మున్సిపాల్టీ ,మెట్రో వాటర్ వర్క్స్ నుండి ఎన్ని నీరు కావలన్న వాటర్ ఇవ్వడానికి రెడీ గా ఉన్నామని తెలిపారు.ఇది కంటోన్మెంట్ లో ఉండడం వల్ల స్టోరేజ్ కి తక్కువగా అవకాశం ఉందని తెలిపారు.మెట్రో వాటర్ వర్క్స్ ,కంటోన్మెంట్ అధికారులు కలిసి సమస్య పరిష్కారం చేద్దామని అన్నారు. ఎమ్మెల్యే గణేష్ అడిగిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి గారి తరుపున 5 కోట్లు మంజూరు చేస్తున్నమని తెలిపారు. కంటోన్మెంట్లో తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నారు. నేను చాలా సంవత్సరాలు కంటోన్మెంట్ లో ఉండేది.. మా పిల్లలు ఇక్కడే చదువుకున్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాmani ఈ నియోజకవర్గం లో 3500 ఇళ్లు మంజూరు చేశామని అన్నారు.ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సన్న వడ్ల కు 500 బోనస్ ,500 గ్యాస్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం శుక్రవారం నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి హైదరాబాద్ జిల్లాల్లో 358 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు జీవితంలో కీలకం,తల్లిదండ్రులు టి వి సీరియల్ లు బంద్ చేయండి అన్నారు. పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం పక్షాన శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అందరూ పరీక్షలు బాగా రాయాలి..పరీక్షకేంద్రాల్లో అన్నిఏర్పాట్లు చేశాం.. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే శ్రీగణేశ్,కలెక్టర్ అనుదీప్ దురశెట్టి , కంటోన్మెంట్ జాయింట్ సీఈవో పల్లవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల దృష్టి లోపం ఉన్న విద్యార్థికి కంటి అద్దాలు పంపిణీ

: **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .**

* **ఆర్ బి ఎస్ కే ద్వారా పాఠశాల విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ.**
* **జిల్లాలో 4396 మంది దృష్టిలోపం గల విద్యార్థుల గుర్తింపు.**
* **3426 మందికి మొదటి విడతలో నాణ్యమైన కంటి అద్దాల పంపిణీ**
* **త్వరలో మిగిలిన 970 మందికి కండ్ల అద్దాలు.**

**సంగారెడ్డి మార్చి20( సమయం న్యూస్) :** విద్యార్థులలో కంటి చూపు లోపాలని ముందుగా గుర్తించి మెరుగైన చికిత్సలు అందేలా ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం సంగారెడ్డి శాంతినగర్ లోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ గురుకుల బాలికల పాఠశాల లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె కార్యక్రమం కింద దృష్టిలోపం ఉన్నపిల్లలకు కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిర్ణీత లక్ష్యం నిర్దేశించుకుని చదవాలని అన్నారు. విద్యార్థులు మొబైల్, టాబ్, కంప్యూటర్, టివి వంటి ఎలక్ట్రానిక్ ఐటమ్స్ పై ఎక్కువ సమయం కేటాయించడంతో విద్యార్థులలో కంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని వాటి నివారణకు జిల్లా లో సంవత్సరం 2024 లో రెసిడెన్షియల్ హాస్టల్స్ , ప్రభుత్వ పాఠశాల లలో విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 9 టీం ల ద్వారా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలి పారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న పిల్లలను కంటి పరీక్షలు చేపట్టి దృష్టి లోపాన్ని గుర్తించి నాణ్యమైన కంటి అద్దాలను అందిస్తున్నామని పిల్లలు చదువుపై ఎక్కువ దృష్టి సారించి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలో అన్ని పాఠశాలలో దృష్టిలోపం ఉన్న 4792 మంది విద్యార్థులు మొదటి దశ స్క్రీనింగ్ తర్వాత దృష్టిలోపం




ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. వీరిని కంటి వైద్యులు పరిశీలించగా వీరిలో 4396 విద్యార్థులకు కంటి అద్దాల అవసరమవుతాయని నిర్ణయించినట్లు తెలిపారు. కంటి అద్దాల అవసరం వున్న వారందరికీ ఈ రోజు అన్ని పాఠశాల ల్లో 4396 మంది విద్యార్థులకు కండ్ల అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన విద్యార్థులకు కూడా కండ్లద్దాలు పంపిణీ చేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమం త్వరలో అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. దృష్టిలోపం సమస్యను ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే చాలావరకు సమస్య మెరుగుపడుతుందన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు చదువుపై దృష్టి సాధించి మంచి మార్కులతో ఉత్తర్వులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిని జ్యోతి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష సెంటర్లను పరిశీలించిన ఎంఈఓ సత్యనారాయణరెడ్డి

**రాయపోల్. మార్చి సమయం న్యూస్ 20 :** మండలంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 411 మంది ఉండగా బేగంపేట సెంటర్లో 204 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా రాయపోల్ సెంటర్ లో 207మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్నారు వాళ్ళకి కావాల్సిన అన్ని వసతులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఏమైనా సందేహాలు ఉన్నట్టయితే మీ ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోగలరని పరీక్షలు బాగా రాసి అమ్మ నాన్నలకి చదివి చెప్పిన గురువులకి బడికి మంచి పేరు తెస్తారని ఆశిస్తున్నామని తెలియపరిచారు సమయానికి 40 నిమిషాల ముందే ఎగ్జామ్ సెంటర్ కి చేరుకోవాలని తెలిపారు .ఎండలు అధికంగా ఉన్నాయి కాబట్టి మీరు వాటర్ బాటిల్ ఉండాలని తెలియపరిచారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని పేర్కొన్నారు.



## సంపాదకీయం

# రాజకీయ సంస్కరణలు రావాలి !

రాజకీయ సంస్కరణలు లేకుండా భారత్మనుగడ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. ఎంతసేపు సీట్లు, ఓట్లు,నాయకుల జీతాలు, భత్యాలు, పెన్షన్లు, ఉచిత పథకాలు వంటివాటి చుట్టే రాజకీయం సాగుతోంది. దీనికి ఎక్కడో ఒక చోట ముగింనపు రావాల్సి ఉంది. చైనా లాంటి దేశాలు ఆర్థికంగా పురోగమిస్తుంటే భారత్ మాత్రం కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కారణంగా కుంటుతోంది. ఇంకా సీట్లు పెంచుకోవాలి...తమకు అవకాశాలు పెంచుకోవాలన్న దురాలోచన తప్ప ప్రజల సమస్యలు తీర్చడం, ఆకలి బాధలు తీర్చడం, సౌకర్యాలు పెంచడం వంటివన్నీ పక్కకు పోతున్నాయి. ప్రజల ఎజెండా ముందుకు రావడం లేదు. డీలిమిటేషన్‌తో తమ సీట్లు తగ్గుతాయని గొడవ చేస్తున్న స్టాలిన్ లాంటి వారు దీనికి సమాధానం చెప్పాలి. ఆయనకు వ్తాసు పలుకుతున్న వారు కూడా సమాధానం చెప్పాలి. అలాగే పదేళ్లుగా అధికారంలో ఉన్ మోడీ ముందుగా సమాధానం చెప్పాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా లేదా..ధరలు అదుపులోకి వచ్చాయా లేదా..నిరుద్యోగం తగ్గిందా లేదా అన్నది చట్టసభల్లో చర్చించడం లేదు. ప్రజలకు అవసరం లేని ఎజెండాలు తెరపైకి తెచ్చి, తమ పబ్బం గడుపుకునే రాజకీయాలు సాగుతున్నాయి. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. ఇంకా జనాభా పెరగాలని కొందరు ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా స్టాలిన్, చంద్రబాబు లాంటి వారు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఉన్న ప్రజలకు సరైన ప్రాథిమిక సౌకర్యాలు కలిగించకుండా తమ రక్షణ కోసం వందలకోట్లు వెచ్చిస్తున్న వీరు ప్రజలను రక్షిస్తారనుకోవడం అత్యాశే కాగలదు. మారుతున్న కాలానుగుణంగా పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఇకపోతే ఒకే పార్టీలో ఉంటున్న కొందరు రాజకీయ గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో వారు, వారి కుటుంబ సభ్యులే నిరంతరంగా ఉండే విధంగా రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చేసుకుంటున్నారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో మార్పులు రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా కేవలం రెండు టర్మ్‌ల కాలాన్ని మాత్రమే నియంత్రించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు తీసుకుని రావాల్సి ఉంది. ప్రజలు ఈ ఎజెండాతో ముందుకు రావాలి. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. ముువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం,విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం,ఉచిత పథకాలను ప్రవేశ పెట్టడం వంటివన్నీ తగ్గాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటుతో గెలిచిన నేతలు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అన్నది కూడా ప్రజలే ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. మనం ఓటుకు అమ్ముడు పోవడం వల్లనే ఇలా జరుగుతోందని గుర్తించాలి. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎల్లవేళలా ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సంస్కరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్టాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. రాజకీయ నేతల అవినీతిపై తక్షణం లోక్‌పాల్ ఏర్పాటు అత్యావశ్యకం. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడిరది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది.

## భారతదేశానికి మరో కొత్త సంకటం
# 'హలాల్' రూపంలో దాపురించింది

హలాల్ అంటే ముస్లింలు జంతువులను కోసే పద్ధతి అని మాత్రమే ఇప్పటివరకు అనుకునేవారము, (హలాల్ అంటే: ముస్లింలు దేవుడికి బలి ఇచ్చే ముందు అల్లాను ప్రార్థించి కల్మా చదివి జంతువు లేదా పక్షి యొక్క శ్వాస నాళాన్ని ఆ తదుపరి కంఠాన్ని కోసి రక్తం అంతా బయటికి వచ్చే విధంగా చేసి, గిలగిల కొట్టుకుంటూ ప్రాణాలు వదిలిన తదుపరి దానిని మాంసంగా మారుస్తారు , హిందువులేమో 'జట్కా' పద్ధతి అవలంబిస్తారు, అంటే ఒకేసారి పశువు యొక్క తలను శరీరం నుండి వేరు చేయడం ద్వారా పశువుకు ఎక్కువ బాధ తెలియకుండా చేయడం అన్నమాట.)

ఇప్పుడు 'హలాల్' పేరుతో కొత్త తతంగం మొదలైంది... అన్ని రకాల నిత్యవసర వస్తువులైన సబ్బులు,పేస్టు, మందులు, వస్తువులు, చెప్పులతో సహా చివరికి ఇస్లామిక్ మ్యారేజ్ సైట్ లు కూడా హలాల్ సర్టిఫికెట్ పొందినవిగా ప్రచారం చేసుకుంటున్న విచిత్ర వైనం కనబడుతున్నది.

*** దగ్గరగా గమనిస్తే ప్రమాణాలు ఏమైనా మారుతున్నాయా..?**

ఈ వస్తువులపై హలాల్ సర్టిఫికెట్ ముద్ర ఉంటున్నది.., దీనికి ప్రభుత్వ గుర్తింపు అస్సలు లేని ప్రైవేటు సంస్థలు సర్టిఫికెట్లను జారీ చేస్తూ ఉన్నాయి.

*** మరి అధికారులు స్పందించడం లేదా ..?**

చాలా మంది ప్రభుత్వ అధికారులకు ఈ విషయమే తెలియదు, మరికొందరు తెలిసినా దీని వలన పెద్ద నష్టమేమీ లేదు అంటూ దాటవేయడం, చట్టాల గురించి కానీ, ఆర్థిక నష్టాల గురించి గానీ, ముఖ్యంగా భారత ప్రజల యొక్క నమ్మకాలు, స్వాభిమానం విషయంలో ఏ మాత్రం పట్టింపులేని బ్యూరోక్రసీ నిర్లిప్తంగా ఉండడం సహించరాని విషయం. వెంటనే అధికారులు, ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపే నాయకులు కళ్ళు, చెవులు తెరుచుకుని అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది.

**ఎందుకు ఈ హలాల్ సర్టిఫికెట్ ..?**

ఈ సర్టిఫికెట్ లేనిదే వస్తువులు కొనమని కొంతమంది ప్రతి వస్తువును పరిశీలించి హలాలు సర్టిఫికెట్ ముద్ర ఉండడం గురించి డిమాండ్ చేస్తున్నారని వ్యాపార వర్గాలు అంటున్నాయి.

ఇక హోటల్స్, రెస్టారెంట్లు మొదలు కొని అనేక కంపెనీలు హలాల్ డబ్బులు చెల్లించి హలాల్ సర్టిఫికెట్ తీసుకుని




ప్రారంభిస్తున్నారు ఈ సర్టిఫికెట్లు తీసుకొని వస్తువులను తయారు చేసి వాటిపై వారు నిర్దేశించిన గుర్తులను ముద్రిస్తున్నారు....

విదేశాలకు వస్తువులు ఎగుమతి చేసే కొన్ని స్వదేశీ పరిశ్రమలు కూడా ఈ హలాల్ సర్టిఫికెట్ తీసుకోవడం ఒక తప్పని తతంగంగా మారిపోయింది.

ఇలా ఆర్థిక లావాదేవీలు నెమ్మది నెమ్మదిగా మొత్తానికి మొత్తంగా శాంతి కాముకులమని చెప్పుకొనే ఇస్లాం అనుయాయుల దయాదాక్షిణ్యాలపై కేవలం వ్యాపారాలు పరిశ్రమలు మాత్రమే కాక భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆధార పడేటట్లు చేయడానికి పెద్ద కుట్ర జరుగుతున్నది.

50కి పైగా ఇస్లాం దేశాలు హలాల్ సర్టిఫికెట్ కలిగిన వస్తువులను మాత్రమే కొంటాము, ఉత్పత్తిని చేస్తామనే నిబంధనలు అంగీకరించాయి .., డబ్బు చెల్లించి సర్టిఫికెట్ పొంది వ్యాపారాలు చేసుకోవడం కోసం సమ్మతించాయి.

ఆశ్చర్యం మనదేశంలో కూడా ఈ హలాల్ సర్టిఫికెట్ కలిగి ఉండి లేదా ఆ ముద్రను కలిగి ఉన్న వస్తువులను మాత్రమే వాడతామని మతంమత్తులో డిమాండ్ పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తే కిక్కురుమనకుండా వేల రూపాయలు చెల్లించి హలాల్ సర్టిఫికెట్లు తెచ్చుకుంటున్నారు. తినే ఆహారానికి కూడా మతం ఉంటుందా అని ప్రశ్నించే అభ్యుదయ వాదులు కూడా కిక్కురు మనకుండా తింటున్నారు.

అసలు ఈ సర్టిఫికెట్లను ఎవరు ఇస్తున్నట్టు: ప్రభుత్వానికి సంబంధం లేని కొన్ని మత సంస్థలు భారతదేశంలో హలాల్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నాయని తెలిసింది.. ఈ సంస్థలు దేశీయ మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాద సంస్థలకు ఫండింగ్ చేస్తున్నట్లుగా కూడా సమాచారం. దీనిపై సమగ్రంగా ప్రభుత్వ విచారణ జరగాలని డిమాండ్ చేస్తున్నాం.

ఒక్కొక్క హోటల్ కనీసం 20 వేల రూపాయలకు తగ్గకుండా అనుమతి కోసం వెచ్చిస్తున్నట్లు తెలుస్తున్నది. ఒక మెట్రోపాలిటన్ సిటీలో ఉండే హోటల్ లు ఎన్ని ఉంటాయో ఒక్కసారి లెక్కిస్తే ఎంత మొత్తం అవుతుందో ..?

ఒక రాష్ట్రంలో వేలాది రూపాయలు లక్షలాది కంపెనీల నుండి వసూలు చేస్తున్నారు ఈ మొత్తం క్రమక్రమంగా వేల కోట్ల రూపాయల ఆదాయంగా మారింది ఈ విషయాన్ని ఎవరైనా ఆలోచించారా..?

ప్రభుత్వానికి సమాంతర ఆర్థిక వ్యవస్థను నడపడం కోసం కుట్రపూరితంగా పన్నిన వల ఇది.

ఇలా సేకరించిన ధనం ఎవరి ద్వారా ఎక్కడికి వెళ్తున్నది ఎవరికి చెందుతున్నది ఆరా తీసి సత్యాన్ని బయట పెట్టాలని కోరుతున్నాం.

మరోవైపు .. ఆరోజుల్లో మాస్కు కట్టుకోకుండా ఆహారంతో పాటు చావును కూడా కరోనా రూపంలో వెంట తెచ్చిన వ్యక్తి నుండి ఆహారాన్ని తీసుకోను అన్నందుకే ..,

ఆహారాన్ని తెచ్చినవాడు ఫలానా మతానికి చెందినవాడని తెలిసి ఆహారాన్ని తిరస్కరిస్తావా..?

*** ఆహారానికి మతాన్ని జోడిస్తావా..?**

అంటూ కేసులు పెట్టిన సెక్యులర్ ప్రభుత్వాలు, ప్రభుత్వేతర అనధికార మత సంస్థలిచ్చే హలాల్ సర్టిఫికెట్ ,దాని ముద్ర లేకపోతే ఈ వస్తువులను మేము వాడము, మీ దుకాణంలో హలాల్ సర్టిఫికెట్ ముద్ర లేని వస్తువును మేము కొనము, మీ హోటళ్లలో మీ రెస్టారెంట్లలో తినము అంటూ బైకాట్ చేసే ఈ బ్లాక్ మెయిల్ గాళ్ళను ఏమీ అనకపోవడాన్ని, వారిపై కేసులు పెట్టకపోవడాన్ని ప్రశ్నిస్తున్నాం.

సమాంతర ప్రభుత్వాన్ని నడిపిస్తూ డబ్బులు తీసుకొని హలాల్ సర్టిఫికెట్ ఇచ్చేవాడు ఇస్తున్నాడు సరే హలాల్ సర్టిఫికెట్ తీసుకునేవాడు ఎందుకు తీసుకుంటున్నాడు..? ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగం ఆలోచించక పోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం.

హలాల్ చేసిన జంతువులను, హలాల్ ముద్ర కలిగిన వస్తువులను పండ్లు ,డ్రై ఫ్రూట్స్ ఔషధాలు ఆయుర్వేదిక్ మందులు ముస్లింలతో పాటు మిగతా మతస్తులు ఎందుకు తినాలి..? ఎందుకు వాడాలి గౌరవ ప్రభుత్వ అధికారులు పెద్దలు వివరించగలరా..?

ముస్లింలు వాడుతున్న ఉపయోగిస్తున్న, నమ్ముతున్న విషయాలను ముస్లిమేతరులు కూడా నమ్మాలని ఉపయోగించుకోవాలని, హలాల్ ముద్ర ఉన్న వస్తువులనే వాడాలని కోరడంలో ఏమైనా అర్థం ఉందా.?

ఇది భారత రాజ్యాంగంలోని Ar tical 27 కు విరుద్ధం కాదా..? దీన్ని న్యాయస్థానాలలో ప్రశ్నించాల్సిన అవసరం ఉంది.

*** కేరళ రాష్ట్రంలో హలాల్ అనుమతి కలిగిన భవనాల నిర్మాణం, సొసైటీల నిర్మాణం మొదలైంది. ఇది ఎక్కడి వరకు దారి తీస్తుంది..?**

క్రమంగా ప్రత్యేకమైన ముస్లిం భావాలు కలిగిన ప్రత్యేక భూభాగాలు ఏర్పాటు చేసుకోవడం అంటే ప్రత్యేక రాజ్యంగా ఏర్పాటు చేయడమే కదా...! ఇది వ్యతిరేకించదగిన భారత దేశ సార్వభౌమత్వానికి ప్రమాదం కలిగించే భయంకరమైన విధానం.

వస్తువుల తయారీ జరిగే పరిశ్రమ దగ్గరికి హలాల్ సర్టిపై చేసేందుకు వచ్చిన పరిశీలనా బృందం కోరుతున్న విషయాలు ఏమిటంటే,

ఉదాహరణకు హలాల్ అనుమతి కలిగిన భవనాల నిర్మాణం విషయమే తీసుకుందాం:

ఈ భవనాల నిర్మాణం చేసిన వ్యక్తులు ఇస్లాంను అనుసరించే వాళ్ళుగా ఉండాలి, ఈ భవననర్మాణానికి సమీకరించే ఇటుకలు ఇస్లామును నమ్మిన వాళ్లే తయారు చేసి ఉండాలి, చివరికి రంగులు ఇస్లామును నమ్మేవాళ్ళు తయారు చేసినవే అయి ఉండాలి. రంగులు వేసే వాళ్ళు కూడా ఇస్లాము నమ్మే వాళ్లై ఉండాలి ఇలా భవన నిర్మాణానికి వాడే ప్రతి వస్తువును తయారు చేసే ప్రతి వ్యక్తి ఇస్లాంను నమ్మిన వాడై ఉండాలి అనే మూల సూత్రాన్ని పరిశీలించి సిఫారసు చేస్తేనే హలాల్ సర్టిఫికెట్ వచ్చేది.

ఇలా క్రమంగా హలాల్ అనే భావనకు వెనుక ఇస్లాం మత విస్తరణ, ఇస్లాం మత రాజ్య స్థాపన అనే వ్యూహం కూడా కనబడుతున్నది.

దీనిని అర్థం చేసుకొని తగిన విధంగా స్పందించ వలసిన బాధ్యత ప్రభుత్వాలది.

ఈ బాధ్యతలను విస్మరిస్తే, ప్రజలు జాగృతమై ప్రభుత్వాలకు గుర్తు చేస్తారు, తమ దేశం యొక్క, ప్రజల యొక్క స్వాభిమానాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటారనీ నిరూపిద్దాం.

**- ఆకారపు కేశవరాజు**
**జాతీయ సహాయ కార్యదర్శి**
**విశ్వ హిందు పరిషద్**

## పలు అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ఎమ్మెల్యే గణేష్

**అంబర్ పేట, మార్చి 20 సమయం న్యూస్:** నియోజకవర్గ ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరయిన 9.4 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులలో భాగంగా ఈ రోజు వార్డు 7, ఆశ ఆఫీసర్స్ కాలనీ, గాంధీ నగర్ లో 1.15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ శంకుస్థాపన చేశారు. కంటోన్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటడం, ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించక పోవడంతో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృద్ధి పై దృష్టిసారించిందని,




కంటోన్మెంట్ అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి, ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎండాకాలంలో కంటోన్మెంట్ ప్రాంతంలో నీటి సమస్యను తీర్చడానికి ముఖ్యమంత్రి గారి సహాయంతో జిహెచ్ఎంసి, వాటర్ బోర్డ్ 5.9 ఎంజిడి ఉన్న వాటర్ సప్లైని 6.9 కి పెంచినా సరైన స్టోరేజ్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ లేదని, డిఫెన్స్ మరియు సివిల్ ఏవియేషన్ భూములలో పేదలకు పట్టాలు ఇప్పించాలని, మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చడానికి, స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లడంతో మంత్రి వెంటనే నియోజకవర్గంలోని పలు సమస్యల పరిష్కారం కోసం 5 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం చేపడుతున్ పనులను జూన్ లోగా పూర్తి చేస్తామని ఆ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ హామి ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే , స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కంటోన్మెంట్ బోర్డ్ జాయింట్ సిఇఓ పల్లవి, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ శ్రీమతి భానుక నర్మదా మల్లికార్జున్ , కంటోన్మెంట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీమతి సరిత తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు తీసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



**సంగారెడ్డి మార్చి 20 ( సమయం న్యూస్) :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఐసీసీ సమావేశమందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొని రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించేవిధంగా చర్యలు చేపట్టాలని ఆర్ టి ఓ ,పోలీస్ అధికారులను ఆదేశిం చారు. ఆకస్మికవాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించాలన్నారు. కొత్త బ్లాక్ స్పాట్లను గుర్తించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు ఈ బ్లాక్ స్పాట్ల జాబితాను అందించాలని అన్నారు. నేషనల్ హైవేల కిరువేపులా చెత్త వేసీవారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు . హైవేల పక్కన ఉన్న మద్యం దుకాణాలు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ఆర్ అండ్ బీ శాఖ నుండి అసిస్టెంట్ ఇంజినీర్ (AE), పోలీసు శాఖ నుండి ఒక అధికారి కలసి ఒక సమన్వయ బృందంగా పనిచేయాలన్నారు. ప్రధాన జాతీయ రహదారి జిల్లాలో ఉన్నందున నిర్మాణంలో ఏవైనా లోపాలు ఉన్న సరిచేయాలని, ప్రమాదాల ప్రాంతాలలో వెంటనే అందుబాటులో ఉండేలా అంబులెన్సులు, పెట్రోలింగ్ వాహనాలు, జేసీబీ, క్రేన్లు ఉండాలని సూచించారు. స్పీడ్ గన్ తనిఖీలు క్రమం తప్పకుండా రొటీన్ పద్ధతిలో కాకుండా ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మూలమలుపులు, కల్వర్టులు, ఎత్తు పల్లాలు, నిర్మాణ లోపాలను పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ప్రమాద ప్రాంతాలలో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు వాహనాల లోడ్ ఫిట్ నెస్‌ను పర్యవేక్షించాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లు రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పోలీస్, ఆర్ & బీ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ పరితోష్ పంకజ్ , అదనపుకల్లెక్టర్ మాధురి , అదనపు ఎస్పీ సంజీవరావు ,జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి , జిల్లా రవాణా అధికారిని అనిత, ఆర్డీఓలు , ఆర్ &బి అధికారులు , పోలీస్, రవాణా, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, ఆర్టీసీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ,మునిసిపల్ అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.



## ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలి

*** జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**ఆదిలాబాద్ మార్చి20 (సమయం న్యూస్) :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, వాటిని సాధించి సమాజానికి సేవ చేయాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. జైనథ్ ఆదర్శ పాఠశాలలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాల మేరకు పట్టుదలతో కృషిచేసి వాటిని సాధించాలని తెలిపారు. పది సంవత్సరాల నిడివి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని, కానీ ఎట్టి పరిస్థితుల్లో మానసికంగా ఒత్తిడికి గురి కావద్దని చెప్పారు. ఉపాధ్యాయులు జట్టు స్ఫూర్తితో పనిచేసి, విషయాలను వివరిస్తూ వారిలో జిజ్ఞాసను నెలకొల్పాలని సూచించారు. జిల్లా విద్యాధికారి ప్రణీత మాట్లాడుతూ పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, ఎంపీడీవో రవీందర్ నాథ్, ఆరోగ్య పాఠశాల జిల్లా సమన్వయకర్త అజయ్, ప్రిన్సిపల్ లుందే రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

*** ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

*** అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ తో కలిసి అమృత్ 2.0 పనుల ప్రగతిపై సమీక్ష**



**నిజామాబాద్, మార్చి 20 (సమయం న్యూస్):** ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు వీలుగా ఆయా పథకాల కింద నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ అధికారులకు సూచించారు. గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లతో కలిసి అమృత్ 2.0 పథకం పనుల ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. సుమారు 400 కోట్ల రూపాయల విలువ గల పనులకు గత జనవరి నెలలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి షబ్బీర్ అలీ ఇతర ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసిన విషయం విధితమే. ప్రస్తుతం ఆ పనులు ఏ దశలో కొనసాగుతున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిధుల కొరత ఎంతమాత్రం లేదని, పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ప్రస్తుత వేసవి సీజన్లో నగరంలో ఇంటింటికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. రోడ్లు, ఇతర పెండింగ్ పనులను పూర్తి చేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న నిజామాబాద్ మాస్టర్ ప్లాన్ గురించి కూడా ఉన్నతాధికారులతో ఇటీవలే చర్చించామని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే నిజామాబాద్ నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా అధికారులు ప్రజోపయోగ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇతర మున్సిపాలిటీలతో పోలిస్తే నిజాంబాద్ నగరపాలక సంస్థ పనితీరు కలెక్టర్ పర్యవేక్షణలో ఎంతో బాగుందని షబ్బీర్ అలీ ప్రశంసించారు ప్రస్తుత రంజాన్ మాసంలో ఎలాంటి ఫిర్యాదులకు తాగు లేకుండా శానిటేషన్ పండ్లను జరిపిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో నుడా ఛైర్మన్ కేశ వేణు, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

*** కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

అనంతరం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నిజామాబాద్ సౌత్, నార్త్ మండలాల లబ్ధిదారులకు జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 565 మందికి రూ. 5.65 కోట్ల పైచిలుకు విలువ చేసే చెక్కులను అందజేశారు.



## వానకాలం రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలి

*** రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**హన్మకొండ మార్చి20( సమయం న్యూస్):** గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సంబంధిత శాఖల అధికారులతో కలిసి మంత్రి కొండ సురేఖ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళ లోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రి కి వివరించారు. అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మరిపెడ లో జిల్లా కలెక్టర్ పర్యటన

*** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , కే జి బి వి పాఠశాల ఆకస్మిక తనిఖీ.**

*** జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్**

*** పదవ తరగతి పరీక్షలకు మరిపెడహాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలి**

*** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు తగిన ఏర్పాట్లను చేయాలి**



**మహబూబాబాద్ మార్చి 20 (సమయం న్యూస్) :** గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మరిపెడ మండలం సూర్యాపేట రోడ్డులో గల కేజీవిబీ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహంలో పాఠశాలలలో తగిన సౌకర్యాలు కల్పిస్తూ రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, డైట్ మెనూ పక్కాగా పాటించాలని, సూచించారు, రాష్ట్రస్థాయిలో జిల్లాను అత్యుత్తమ ఫలితాలను సాధించుటకు గత కొన్ని రోజుల నుండి ప్రణాళికా ప్రకారం విద్యాశాఖ ముందుకు వెళ్లిందని అందుకు అనుకూలంగా చర్యలు తీసుకొని ప్రతీ సబ్జెక్టు వారీగా విద్యాబోధనలు అందించడం జరిగిందని అన్నారు, రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. వసతి గృహం లోని కిచెన్ షెడ్డు, తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. భోజనం సిద్ధం చేసే వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం వడ్డించాలని సూచించారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లవారీగా తగిన మందులు ఓఆర్ఎస్ సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే స్పందించాలని, తీవ్రమైన ఎండల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామపంచాయతీలు మున్సిపల్ వారిగా విస్తృత ప్రచారం చేయాలని వైద్యసిబ్బందికి సూచించారు. మందుల స్టాక్ రిజిస్టర్, హాజరు వివరాలను, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను తనిఖీ చేసి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# గంధ మల్ల రిజర్వాయర్ భూసేకరం, నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

*** ప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్య**

**అకెరు మార్చి20( సమయం న్యూస్)** : గంధ మల్ల రిజర్వాయర్ కొరకు భూ సేకరణ మరియు నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతంగా తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం రోజు ఆలేరులో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆలేరు విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గంధ మల్ల రిజర్వాయర్ వల్ల అతి తక్కువ భూసే కరణ, మరియు ఎలాంటి ముంపు గ్రామాలు లేకుండా 1.41 టీఎంసీ ప్రతిపాదనతో ప్రభుత్వం నిర్ణయించడంతో తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ మరియు రెవెన్యూ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆలేరు నియోజకవర్గంలోని సుమారు 100కి పైగా గోదావరి జనాలతో చెరువులు నింపడానికి కృషిచేసిన ఇరిగేషన్ అధికారులను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అభినందించారు. ఈ ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,ఎస్సీ ఇ ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, ఈ ఈ లు, ఎ ఈ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



www.epapersamayam.com APTEL/2006/18267
సమయం






# లే అవుట్ క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాల్ పల్లి మార్చి20 (సమయం న్యూస్) :** మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యూమెంట్ రైటర్స్ తో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న ఎల్ఎర్ఎస్ (లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా ఈ నెలాఖరు వరకు ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25 శాతం రాయితీ అవకాశం కల్పించిందని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్ లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్ వంటి పలు వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఒక లే అవుట్ లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉంటే, మిగిలిపోయిన 90 శాతం ప్లాట్లకు ఎల్అర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్ కు అవకాశం కల్పించారని, అలాంటి వారికి కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎస్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు. ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ కొరకు ఎదురు చూస్తున్నారని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 26.8.2020న ఎల్ ఆర్ ఎస్ కు 8312 ఇంటి ప్లాట్లు, 60 లే అవుట్స్ కు దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 4909 మందికి క్రమబద్ధీకరణ సమాచారం అందినట్లు తెలిపారు. మిగిలిన దరకాస్తులు రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతి రాజ్ శాఖల అధికారులు విచారణ చేయనున్నారని అన్నారు. ఈ సందర్భంగా లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యూమెంట్ రైటర్లు సిటిజన్ లాగిన్ లో సాంకేతిక పరమైన ఇబ్బందులు వస్తున్నాయని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్ రాము, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టిపిఓ సునీల్, లే అవుట్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యూమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# 2025-2026 సం.రానికి రూ.1071.48 కోట్ల
# అంచనాలతో బల్దియా బడ్జెట్ కౌన్సిల్ ఆమోదం

**: వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2025-26 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్**






వరంగల్ కార్పొరేషన్ మార్చి20 (సమయం న్యూస్) : రూ.1071 కోట్ల 48 లక్షల అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలక వర్గం ఆమోదించింది. ముందుగా మాజీ కౌన్సిలర్ ఏకుల కొర్నేల్ మరణం పట్ల కౌన్సిల్ 2 నిమిషాల మౌనం పాటించింది.

ఈ సమావేశంలో 1/3 కోరం హాజరైన తదుపరి బడ్జెట్ సమావేశం ప్రారంభించగా బల్దియా అకౌంట్స్ అధికారి సరిత బడ్జెట్ అంచనాలను వెల్లడించారు.

రూ.1071 కోట్ల 48 లక్షల అంచనాలతో రూపొందించిన బడ్జెట్ కు సభ్యులు ఏకగ్రీవంగా అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది.

ఇందులో రూ.337 కోట్ల 38 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.728 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 600 కోట్లు డీపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు.

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ సర్వతోముఖాభీవృద్ధియే ధ్యేయంగా 2025 26 సంవత్సరపు బల్దియా మహా బడ్జెట్ ను 1071.48 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టి ఆమోదించుకోవడం జరిగిందన్నారు.

ఈ అభివృద్ధిలో మనమందరం భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని అన్ని విధాల సుందరంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో టెల్ పార్క్, విమానాశ్రయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్ట్రాంగ్ వాటర్ డ్రైన్, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ల ఏర్పాటుకు శరవేగంగాముందుకెళ్తున్నట్లు తెలిపారు రాజకీయాలకతీతంగా వరంగల్ నగరాభివృద్ధికి అందరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

మంజూరైన బడ్జెట్ ను పూర్తిగా వినియోగించికొని గ్రేటర్ వరంగల్ లోని అన్ని డివిజన్లో సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు వరంగల్ నగర అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. నగరంలోని ఖాళీ స్థలాలకు పన్ను విధించి,అక్రమ కట్టడాలు జరగకుండా అనుమతి పొంది ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటే బల్దియా పెరిగే అవకాశం ఉందన్నారు. వీధి వ్యాపారులకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి వ్యాపారం చేసుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. డివిజన్లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు.

ఈ సందర్భంగా మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ ...గౌరవ ముఖ్యమంత్రి మరియు మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశనంలో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ, ఎం పి, ఎం ఎల్ సి లు ఎంఎల్ఏలు, కార్పొరేటర్ల సహకారంతో గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని. అందరి సహకారంతో రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు.

వరంగల్ నగర అభివృద్ధికి బడ్జెట్ దిక్సూచి అని, ప్రజలపై భారం లేకుండా పాలకవర్గ బడ్జెట్ ను ప్రవేశ పెట్టామన్నారు. వరంగల్ మహానగర పాలకవర్గం కొలువుదీరిన తర్వాత నాల్గవ సారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని, నగర ప్రజలకు ఎలాంటి పన్నుల భారం లేకుండా ఈ ఏడాది 202526 ఆర్థిక సంవత్సరం అంచనాలువ్యయాలు సిద్ధం చేయడం జరిగింది. బల్దియా బడ్జెట్ లో వాస్తవాలకు దగ్గరగా ఉండేందుకు కొన్ని సవరణలు జరిగింది. ఈ బడ్జెట్ డివిజన్ల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి మరియు మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఏ. రేవంత్ రెడ్డి సారధ్యంలో వరంగల్ నగర అభివృద్ధికి దీర్ఘకాలికమైన ప్రణాళికలు రచించడం జరుగుతోందని అన్నారు.

బల్దియా స్వంత ఆదాయం ద్వారా వచ్చే 337 కోట్ల 38 లక్షల రూపాయలలో 100 కోట్ల రూపాయలు సిబ్బంది జీత భత్యాలు, 29 కోట్ల 92 లక్షల రూపాయలు పారిశుద్ధ్య నిర్వహణకు, 34 కోట్ల 30 లక్షల రూపాయలు విద్యుత్ చెల్లింపులకు, 33 కోట్ల 74 లక్షల రూపాయలు గ్రీన్ బడ్జెట్ కు, 41 కోట్ల 5 లక్షల రూపాయలు ఇంజనీరింగ్ విభాగానికి, 21 కోట్ల 15 లక్షల రూపాయలు సాధారణ నిర్వహణకు, కోటి 40 లక్షల రూపాయలు టౌన్ ప్లానింగ్ కోసం, కోటి 50 లక్షల రూపాయలు డిజాస్టర్ రెస్పాన్స్ కొరకు కేటాయించడం జరిగిందని అన్నారు.

విలీన గ్రామాలలో, బలహీనవర్గాలు నివసించే ప్రాంతాలలోని మురికివాడల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 24 కోట్ల 77 లక్షలు , అలాగే ప్రజా సౌకర్యాల కల్పన, పార్కుల అభివృద్ధి, జంతువధ శాలలు, వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు రూ. 10 కోట్ల 40 లక్షలు, వార్డుల వారిగా అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను రూ. 39 కోట్ల 15 లక్షల రూపాయాలు కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న 187 కోట్ల రూపాయల స్టాంప్ డ్యూటీ ఫండ్స్ ను ముఖ్యమంత్రి మంజూరు చేయడం వల్ల ఈ సంవత్సరం బడ్జెట్ పెంచడంలో అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ,ఎలక్ట్రికల్ వర్కర్స్ లకు జీతభత్యాలు పెంచడానికి స్లమ్ ఏరియాస్ లో అభివృద్ధికి 1/3 బడ్జెట్ కేటాయించుటకు తోడ్పడిందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన, ఎస్సీ కుల గణన చేసి అసెంబ్లీలో ఆమోదించినందుకు కౌన్సిల్ పక్షాన మేయర్ వారికి ధన్యవాదాలు తెలిపారు.,,

ఈ సందర్భంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్నదని బడ్జెట్ కేటాయింపులపై వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు , పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లు, పలువురు కార్పొరేటర్ లు హర్షం వ్యక్తం చేశారు.

వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన 13 విలీన గ్రామాలలో అభివృద్ధి జరిగేలా నిధులు కేటాయించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో వరంగల్ మహానగరం రూపురేఖలు మారే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్కు ధీటుగా అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. అభివృద్ధి లో కార్పొరేషన్కు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.

బల్దియాలో అభివృద్ధి జరగాలంటే వివిధ పన్నుల సెకరణ ద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలోహన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, డెప్యూటీ మేయర్ రిజ్వాన శమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో నియోజక వర్గంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

*** మంత్రి శ్రీధర్ బాబు**

**కాటారం మార్చి20( సమయం న్యూస్) :** గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్యరాకుండా చూడాలని రాష్ట పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులకు దిశ నిర్దేశించారు. గురువారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని కాటారం, భూపాలపల్లి డివిజన్లులో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో 30 బోర్లు నిర్మానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అవసరం ఉన్న గ్రామాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. కాటారం సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో మినీ స్టేడియం, చిల్డ్రన్ పార్కు నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలని తెలిపారు. నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామాలలో సోలార్ పవర్ ద్వారా నీటి మోటార్ల ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సి.ఆర్.ఆర్ ద్వారా ఉట్ల పోచమ్మ , దామర కుంట నుండి మానేరుకువెళ్ళే రోడ్డు, ఒడుపులవంచ గ్రామాలలో నాలుగు రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని వాటి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. ఏ.సి.డి.పి నిధుల ద్వారా నిర్మాణంలో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాటరం సబ్ డివిజన్ కేంద్రంలో మంజూరు చేసిన కూరగాయల మార్కెట్, కమ్యూనిటీ హాలు నిర్మాణాలను టెండర్లను పిలిచి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. కాటరం సబ్ డివిజన్ కు అంబులెన్సు, వైకుంఠ రథాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు.

# రైతు పోలాలు ఎండిపోకుండా
# అధికారులు సమన్వయంతో పని చేయాలి

*** సాగు నీరు వృధా కాకుండా**
***నీటి కాల్వల వద్ద అవసరమైన తగు చర్యలు.**

*** ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించుకోవాలి**

*** యాసంగి పంటకు నీటి విడుదల పై సమీక్షించిన సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి, మార్చి20 ( సమయం న్యూస్) :** జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద యాసంగి పంట పోలాలు సరిగా నీటి సరఫరా కోరకు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించు కుంటూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డీ 83 కాల్వ క్రింద యాసంగి పంటకు నీటి విడుదల, పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సారెస్పీ కాల్వ క్రింద యాసంగి పంట కింద 7 తడులలో 6 తడుల నీటిని ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిపోవడం, ఎస్సారెస్పీ నుంచి ఆశించిన స్థాయిలో నీరు విడుదల కాకపోవడం, ఎండ తీవ్రత వల్ల ఆవిరి లో కొంత నీరు నష్టపోవడం వంటి కారణాలవల్ల చివరి ఆయ కట్టు ప్రాంతాల్లో పంట పొలాలకు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ఎస్సారెస్పీ కాల్వల పై ఎక్కడా నీటి వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాల్వల పై అవసరమైన చోట తగు చర్యలు తీసుకుంటూ నీటిని విడుదల చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను సంబంధిత అధికారులను తెలుసుకొని వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్,మంథని ఈ ఈ బాల రామయ్య ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాసబ్ చెరువులో రహదారి తొలగింపు

హైదరాబాద్, మార్చి 20: రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మండలం తుర్కయాంజల్‌లోని మాసబ్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన రహదారిని హైడ్రా తొలగిస్తోంది.

* 300ల మీటర్ల పరిధిలో 60 అడుగుల వెడల్పుతో వేసిన ఈ రహదారిని తొలగించే పనిని హైడ్రా గురువారం ప్రారంభించింది.
* పెద్ద బండరాళ్లతో పాటు.. భారీ మొత్తంలో మట్టిని నింపి వేసిన రహదారిని తొలగించేందకుకు హైడ్రా పనులను గురువారం మొదలు పెట్టింది.
* దాదాపు 700 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డంగా రోడ్డు వేశారని స్థానికుల నుంచి హైడ్రాకు ఫిర్యాదు అందింది.
* ఇదే విషయాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రాష్ట్ర శాసన సభలో కూడా ప్రస్తావించారు.
* వేలాది లారీల మట్టిని, బండరాళ్లను వేసి రోడ్డు నిర్మిస్తుంటే.. గత పాలకులు పట్టించుకోలేదని ఆరోపించారు.
* వెంటనే ఈ మట్టి రోడ్డును తొలగించి.. చెరువు కబ్జా కాకుండా చూడాలని మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. ఇలా స్థానికుల నుంచి ఫిర్యాదులు అంద డంతో హైడ్రా రంగంలోకి దిగింది.
* ఇప్పటికే ఈ చెరువు ఎఫ్ టీ ఎల్ సరిహద్దులను హెచ్ ఎండీఏ నిర్ధారించి ఉండడంతో పాటు.. చెరువులోనే ఈ రహదారి నిర్మించినట్టు హైడ్రా విచారణలో వెల్లడైంది.
* దీంతో గురువారం రోడ్డును తొలగించే కార్యక్రమాన్ని హైడ్రా చేపట్టింది. బండరాళ్లు పెద్దవిగా ఉండడంతో కాస్త సమయం పట్టే అవకాశం ఉన్నా.. మొత్తం రోడ్డును తొలగిస్తామని హైడ్రా స్పష్టం చేసింది.

# పది పరీక్ష కేంద్రాలు పరిశీలన.. నేటి నుంచి పది పరీక్షలు..



**దౌల్తాబాద్ మార్చి 20, సమయం న్యూస్:** దౌల్తాబాద్ మండల పరిధి లోని బాలికల ఉన్నత పాఠశాల మరియు బాలుర ఏంజేపీ గురుకుల పాఠశాలలను మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు సందర్శించి 21వ తేది నుండి జరిగేటువంటి పదవ తరగతి పరీక్షల ఏర్పాటులను పరిశీలించారు. జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల దౌల్తాబాద్ నందు 196 మంది బాల బాలికలు వివిధ హైస్కూల్ లకు చెందినవారు. అలాగే ఏంజేపీ బాయ్స్ పాఠశాలలో మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన 179 బాల బాలికలు పరీక్షలకు హాజరు కానున్నారు ఆయా పరీక్ష కేంద్రాలలో పరీక్షలకు సంబంధించినటువంటి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అలాగే హైస్కూల్ నుండి ఇన్విజిలేటర్స్ ని కూడా నియమించడం జరిగింది పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి తగిన ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది ఈ పరీక్షలు ఈనెల 21 నుండి ఏప్రిల్ 3 వరకు నిర్వహించనున్నారు.



## కిమ్స్‌లో ట్రాఫిక్‌పై అవగాహన



సికింద్రాబాద్, మార్చి 20 (సమయం ప్రతినిధి) : ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బేగంపేట్ వారి ఆధ్వర్యంలో కిమ్స్ లో ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహంకాళి ఏసిపి సైదయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ట్రాఫిక్ నిబందనలు ఉల్లంఘించినట్లైతే కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. అనంతరం టిటిఐ సిబ్బంది పిపిటి ద్వారా మైనర్ డ్రైవింగ్, రాంగ్ సైడ్, సెల్ ఫోన్ డ్రాంక్ డ్రవింగ్ పైనా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం వలన చాలా వారి అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి ఏసిపి సైదయ్య, రాంగోపాల్ పేట్ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ గిరి, టిటిఐ సిబ్బంది కృష్ణ, అయాన్, హీరో మోటార్ క్రాఫ్ట్ మేనేజర్ సాదిక్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల ముందు కుంగిన డ్రైనేజీ నీ మరమ్మతు చేపించిన కార్పొరేటర్

**అంబర్ పేట, మార్చి 20, సమయం న్యూస్:** అంబర్ పెట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో రిషి విద్యాని కేతన్ హై స్కూల్ వద్ద కచ్చా మోరీ కుంగి పోవడంతో స్థానికులు అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ గారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ప్రేమనగర్ లోని కచ్చా మోరి మాన్ హోల్ కుంగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించి సమస్యను సంబంధిత అధికారులకు, సిబ్బందికి తెలియజేసి,స్కూల్ ఎదురుగానే ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతాయనీ,కావున వీలైనంత త్వరగా నూతన మ్యాన్ హోల్ ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాయుడు గారు,స్థానిక బస్తి ప్రజలు మిజ్బ,ప్రీతి,మాధవి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు







# ఆధునిక మండువా లోగిళ్లు...

**నట్టింట సూర్య కిరణాల కాంతికి ఇల్లంతా ప్రకాశవంతమవుతుంది. బయటి వాతావరణం ఇంట్లో ఎలా ప్రతిఫలిస్తుంది అనుకుంటున్నారు కదూ. అందుకే ఈ 'స్కైలైట్ డిజైన్' ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది. పాత ఇళ్లనూ బయటి వెలుతురు పడేలా మార్పులు చేపడుతున్నారు. ఇక కొత్తగా నిర్మించే ఇళ్లల్లో ఈ ట్రెండింగ్ డిజైన్‌కు చోటిస్తున్నారు.**

**మొక్కలపై వెన్నెల...**

రోజంతా పనిచేసి అలసిపోయి ఇంటికి చేరుకున్నప్పుడు సాయంకాలపు నీరెండ లేదా నిండు పున్నమి వెన్నెల మన ఎదురుగా సాక్షాత్కరిస్తే ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేం కదూ. ఈ 'స్కైలైట్ డిజైన్' ప్రయోజనమిదే. విశ్రాంతి తీసుకోవడానికి, మనసుకు నచ్చినవారితో కూర్చుని మాట్లాడటానికి అనువైన అందమైన ప్రాంతంగా మార్చేయగల శక్తి ఈ డిజైన్‌కు ఉంది. పై అంతస్తుకెళ్లే మెట్లకు పక్కగా చిన్న ఇండోర్ గార్డెన్, సిట్టింగ్ సెట్ ఏర్పాటు చేసుకుంటాం కదా. దీంతోపాటు స్కైలైట్ నుంచి వచ్చే కాంతి లోపల పడేలా పైన కొంత ఓపెన్‌గా లేదా గ్రిల్స్ ఏర్పాటు చేసుకుంటే చాలు. గులకరాళ్ల మధ్య ఉన్న మొక్కలపై పడే వెలుతురు మనసుకెంతో ఉపశమనాన్నిస్తుంది. మొత్తం ఆ ప్రాంతమంతా కొత్తగా కనిపిస్తుంది.

**బల్లపై మెరుపులు...**

మండువా లోగిళ్లను పోలి ఉండేలా నిర్మాణం కావాలా? ఇంటికి మధ్యలో కవర్ చేయకుండా వదిలిన సీలింగ్‌కు గ్రిల్స్ వేస్తే చాలు... ఆ భావన కలుగుతుంది. ఆ సీలింగ్ కింద టేబుల్ ఏర్పాటు చేసుకుంటే టీ సమయాల్లో సాయంకాలపు నీరెండను ఆస్వాదించొచ్చు. ఇక రాత్రివేళల్లో అందరితో కలిసి భోజనం చేస్తుంటే బల్లపై పడే చంద్రుని కిరణాలవల్ల ఆరుబయట వెన్నెల్లో ఉన్న అనుభవాన్నీ పొందొచ్చు.

**విహంగాల నీడలు...**

మెట్లపైన సీలింగ్‌ను సన్నని రాడ్స్‌తో క్లోజ్ చేయాలి. దీనికి రంగురంగుల మెటల్ బర్డ్స్ లేదా తీగల ఆకృతులను అక్కడక్కడా అటాచ్ చేస్తే చాలు. వెలుతురులో వీటి నీడ కింద ఉన్న మెట్ల పక్క గోడపై పడి, నిజంగానే అవి ఉన్నట్లు భ్రమ కలిగిస్తాయి. భలేగుంది కదూ ఈ 'స్కైలైట్ డిజైన్'. ప్రకృతి మన చెంత ఉన్నట్లు ఫీల్ కలిగిస్తుంది.





# MOVIE TIME

## బ్రిటన్ పార్లమెంట్ పురస్కారం మరువలేనిది

### సోషల్ మీడియా వేదికగా ఆనందం పంచుకున్న చిరు



**టాకీస్:** బ్రిటన్ పార్లమెంటు-లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో తనకు జరిగిన సత్కారంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఆనందం గురించి చెప్పేందుకు మాటలు సరిపోవంటూ.. తన ప్రయాణంలో భాగమైన కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. యూకే పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, దౌత్యవేత్తలు, ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో.. నన్ను సత్కరించినందుకు హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం నేను అందుకోవడం సంతోషంగా ఉంది. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంగా ముందుకెళ్లేలా చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సినీ రంగానికి, సమాజానికి చిరంజీవి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందజేసింది. టాలీవుడ్ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్, 'విశ్వంభర' చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపాయి. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో చిరంజీవి నటిస్తున్నారు.




## జాక్ చిత్రం నుంచి కిస్ సాంగ్ విడుదల

### బొమ్మరిల్లు భాస్కర్ దమ్మున్న దర్శకుడన్న సిద్ధూ

**టాకీస్:** సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. 'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసిందని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి 'ఆరెంజ్' సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నేను దర్శకుడి ప్రతిభ చూస్తాను. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా, లేదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ప్రతి సినిమా కొత్తగానే ఉంటుంది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేశానని అన్నారు.

## మాతృత్వపు మాధుర్యం ఆస్వాదిస్తున్నా

### తల్లిగా షూటింగ్‌లో పాల్గొనడం సవాలే అంటున్న దీపిక



**టాకీస్:** బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను' అని దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు- గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

## రజనీ స్ఫూర్తితో లూసిఫర్‌లో సన్నివేశం



**టాకీస్:** మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ- సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు.

రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' - ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు- చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు- చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు- తెలిపారు.

## బ్లాక్ బస్టర్‌కి కేరాఫ్ అడ్రెస్‌గా మారిన నాని..

### అతను సినిమా చేస్తే హిట్ అనే నమ్మకం..!



**టాకీస్:** టాలీవుడ్ హీరో నాని ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాడు. కష్టాన్ని నమ్ముకొని టాప్ హీరోగా ఎదిగాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌తో అతని కెరీర్ మొదలు కాగా ఇప్పుడు టాప్ హీరోలలో ఒకరిగా, సక్సెస్ ఫుల్ నిర్మాతగా కూడా మంచి పేరు తెచ్చుకున్నాడు నాని. సహజ నటనతో నేచురల్ స్టార్ అనే బిరుదుని కూడా దక్కించుకున్నాడు. ఇక నిర్మాతగా మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ అలరిస్తున్నాడు. నాని సినిమాలు సూపర్ హిట్ కాకపోయిన ఫ్లాప్ అయితే కావు. కనీసం ఎబోవ్ యావరేజ్ అయిన నడుస్తుంది. గత కొన్నేళ్లుగా నాని సినీ రంగంలో చేసిన ప్రయోగాలు, తీసుకున్న నిర్ణయాలు పరిశీలిస్తే అతని టాలెంట్ ఏ పాటిదో అర్ధమవుతుంది.

ఓ స్టార్ హీరోగా భారీ మార్కెట్ కలిగి ఉండే నాని, మాస్ యాక్షన్ సినిమాలకు పరిమితం కాకుండా, విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. 'దసరా' లాంటి గ్రామీణ యాక్షన్ డ్రామా తీసిన నాని , వెంటనే 'హాయ్ నాన్న' లాంటి హృదయాన్ని తాకే కుటుంబ కథా చిత్రం చేశాడు. నిర్మాతగా ఇండస్ట్రీకి కొత్త వారిని పరిచయం చేస్తూ మంచి సక్సెస్‌లు అందుకుంటున్నాడు.

## బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ

టాకీస్: సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ్ డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ- బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పోగొట్టు-కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహన్. ఇస్వాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. త్వరలో నెట్ ప్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పే సినట్లేనా.. అన్న ప్రచారం సాగుతోంది.

